క్లుప్తంగా

కలెక్టరేట్‌లో తేనెటీగలు

భువనగిరిటౌన్: జిల్లా కలెక్టరేట్‌లో తేనెటీగలు రావడంతో మంగళవారం ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం సూచిక బోర్డు వద్ద తేనెటీగలు వాలాయి. వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చిన వారు తేనెటీగలు ఎక్కడ కుడతాయోనని మరో దారి నుంచి వెళ్లారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా బొబ్బల ఇంద్రారెడ్డి



ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన బొబ్బల ఇంద్రారెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా మంగళవారం ఆయన నియామక పత్రం అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

పాడి రైతులకు అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పాడి రైతులకు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ రీజినల్ హెడ్ నర్సింగరావు మాట్లాడుతూ.. పాడి పశువులకు సరైన సమయంలో నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. హెరిటేజ్ సంస్థ ద్వారా పాడి రైతులకు కాల్షియం, మినరల్ మిక్చర్, దాణా వంటివి ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పశువులకు ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎలగదుల బాలకృష్ణ, రాజేష్, బాలరాజ్, కనకరాజు, రైతులు ఉపేందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ కోర్టులో ఇఫ్తార్ విందు

చౌటుప్పల్: పట్టణంలోని కోర్టులో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతీ వైష్ణవి హాజరయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖాజామొయినొద్దీన్, కోర్టు సూపరింటెండెంట్ నరేష్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, పడమటి మహిపాల్‌రెడ్డి, ఎలమోని శ్రీనివాస్, వాకిటి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మంగళవారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ హాజరయ్యారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేష్, మాటూరి బాలరాజు, జిల్లా నాయకులు బొలగాని జయరాములు, రచ్చ గోవర్ధన్, మండల కార్యదర్శి వేముల భిక్షం, పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య పాల్గొన్నారు.

ఎల్లగిరి యువకులకు నంది పురస్కారాలు



నంది పురస్కారాలు అందుకుంటున్న ధీరజ్, శివరాం

చౌటుప్పల్: మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామానికి చెందిన పోలేపల్లి ధీరజ్, పోలేపల్లి శివరాం కలిసి 2022లో అమర జవాన్ల సేవలను స్మరిస్తూ 'భరతమాత పోరులో అమరుడైన సైనికుడా' అనే పాటను రూపొందించారు. వీరిద్దరి ప్రతిభను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన శిఖర ఆర్ట్స్ సంస్థ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా ధీరజ్‌కు, ఉత్తమ కెమెరామెన్‌గా శివరాంక నంది పురస్కారాలను ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్యుడు, సీనియర్ రంగస్థల నటుడు వై. ఉమామహేశ్వరరావు చేతులమీదుగా వారు నంది పురస్కారాలు అందుకున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన రమావత్ రవినాయక్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి



భువనగిరి: సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



యాదగిరిగుట్ట: పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



చౌటుప్పల్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు, గౌడ సంఘం ప్రతినిధులు



ఆత్మకూరు(ఎం): సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న గౌడ కులస్తులు



భూదాన్‌పోచంపల్లి: పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

భువనగిరి: నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి ఖిలా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాపన్న యువసేన జాతీయ కన్వీనర్ పరిటాల రవిగౌడ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ, నాయకులు బత్తుల గణేష్, శివరాజ్, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, నాయకులు అబ్బన్న, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్, ఉమాశంకర్‌రావు, చొక్కారెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్, ఉపాధ్యక్షుడు తండ వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి మక్తాల పోచయ్య, జిల్లా కార్యదర్శి కొయ్యడ నర్సింహ, బండి యాదగిరి, చెరుకు అంజయ్య, చెర్కు భిక్షపతి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో మంగళవారం గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పందుల యాదగిరి, బద్దుల యాదయ్య, నీల గాలయ్య, మొగుదాల సత్తయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం: మండల కేంద్రంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కుర్మిండ్ల ఈశ్వర్‌గౌడ్, పోలగొని వెంకటేష్‌గౌడ్, తిరుమల కృష్ణాగౌడ్, రంగా రామాగౌడ్, రాంపల్లి మహేష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమాలలో ఊడుగు శ్రీనివాస్, బొంగు జంగయ్య, తొర్పునూరి వెంకటేశం, చెవగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఎల్లగిరి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మారగోని అశోక్, జంగయ్య, అశోక్, దేవేందర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు: బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మోత్కూరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ మంగళవారం వేర్వేరుగా మోత్కూరు పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తండ సత్తయ్య, రాచకొండ బాలరాజుగౌడ్, గనగాని కృష్ణ, బీసు సత్యం, మెరుగు యాదగిరి, పానుగుల్ల రవి, చిలుకమర్రి బాబుచారి పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు: మడంల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటానికి మండల గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవాంజీ, గడ్డం శ్రీహరి, సైదులు, యాదగిరి, మత్స్యగిరి, మధు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో..

వలిగొండ: మండల కేంద్రంతో పాటు దాసిరెడ్డిగూడెంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో భిక్షపతి, దంతూరి దుర్గయ్య, బందారపు లింగస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట: రామన్నపేటలో సర్వాయి పాపన్న చిత్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూనూరు మల్లేశం, సుర్విహరిబాబు, బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, కూనూరు శ్రీనివాస్, మునుకుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్, గడ్డం దశరథగౌడ్, రంగ సత్యనారాయణ, నాతి రాజు పాల్గొన్నారు.

రాజాపేటలో..

రాజాపేట: మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమగాని గోపాల్, మహేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, నెమిల కేదాది, యాదగిరి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట: యాదగిరిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు సీస కృష్ణగౌడ్ పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంతకుముందు స్థానిక గౌడ సంఘం, టీడీపీ ఆధ్వర్యంలో గౌడ భవన్ వద్ద పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కోల వెంకటేష్‌గౌడ్, రేగు బాల్‌నర్సయ్య, ఎరుకల హేమేందర్‌గౌడ్, పాండవుల భాస్కర్‌గౌడ్, మచ్చ నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

బీబీనగర్‌లో..

బీబీనగర్: సర్దార్ సర్వాయి పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జైహింద్‌గౌడ్, రామాంజనేయులు, శ్యామ్‌గౌడ్, బాలకృష్ణ, సత్తయ్య, వెంకటేష్, ఆగమయ్య, లింగయ్య, బాల్‌రాజు, సురేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



మోత్కూరు: సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

భువనగిరి: బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు బోసుపల్లి ప్రతాప్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి వివరించి బీజేపీకి ఓటు వేసేలా చైతన్యపర్చాలన్నారు. సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్య, రాష్ట్ర కోశాధికారి రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొందూరు పురుషోత్తం, మాస శ్రీనివాస్, భిక్షపతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవేందర్, గోలి ప్రభాకర్, రవికుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

మోత్కూరు: బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మోత్కూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. మంగళవారం మోత్కూరు పట్టణంలోని ఎస్‌వీఎం పాఠశాలలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేయాలని కోరారు. పార్టీల కతీతంగా కుల సంఘాలు బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేషం, మరాఠి అంజయ్య, ముత్తినేని తిరుమలేష్, బీసు మధు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో పోచంపల్లి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ చందు సూపర్–11 టీమ్‌కు రూ.25వేల నగదు, రెండో స్థానంలో నిలిచిన పోచంపల్లి మండలం జలాల్‌పురం జట్టుకు రూ.12వేల నగదుతో పాటు ట్రోఫీని పద్మశాలి సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు తడక రమేశ్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, పద్మశాలీ సంఘం నాయకులు పాలాది యాదగిరి, అంకం పాండు, యువజన సంఘం నాయకులు సూరెపల్లి రాము, రాజారమేశ్, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగేంధర్, ఉపాధ్యక్షుడు రుద్ర చందు, ప్రధానకార్యదర్శి ఆడెపు అరవింద్, సహాయ కార్యదర్శి ఆటిపాముల ధర్మేందర్, కోశాధికారి సూరెపల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలు వస్తేనే విధుల్లోకి వస్తాం

- ఆశ వర్కర్ల డిమాండ్
- పనిభారం ఎక్కువైతుందని ఆవేదన



యాదగిరిపల్లి మెడికల్ ఆఫీసర్‌కి వినతి పత్రం ఇస్తున్న సీపీఎం మండల కార్యదర్శి, ఆశ వర్కర్లు

యాదగిరిగుట్ట: ఏఎన్‌ఎంలు ప్రాథమిక ఉప కేంద్రాలకు ప్రతిరోజు విధిగా వస్తేనే తాము విధుల్లోకి వస్తామని ఆశ వర్కర్లు యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పావనికి తేల్చి చెప్పారు. సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మెడికల్ ఆఫీసర్ పావనికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు మాట్లాడుతూ.. యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 9 సబ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 46మంది ఆశ వర్కర్లు, 18 మంది ఏఎన్‌ఎంలు విధులు నిర్వహించాల్సి ఉందని, కానీ 16 మంది ఏఎన్‌ఎంలు మాత్రమే ఉన్నారన్నారు. ఈ 16 మంది ఏఎన్‌ఎంలు సైతం ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. సబ్ సెంటర్లకు ఆశ వర్కర్లు మాత్రమే వస్తున్నారని, దీంతో రోగులకు కావాల్సిన మందులను ఏమీ ఇవ్వాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏఎన్‌ఎంలు ప్రతి రోజు రాకపోవడంతో ఆశ వర్కర్లపై పని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకొని ఏఎన్‌ఎంలు రెగ్యులర్‌గా ఆరోగ్య ఉప కేంద్రాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గత పాలకుల వల్లే వెనుకబాటు



మాట్లాడుతున్న సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్

భూదాన్‌పోచంపల్లి: గత పాలకుల దివాళాకోరు విధానాల వలనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు సాగునీరందించే మూసీ నది ప్రక్షాళన కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టిన వెయ్యి కోట్లు ఏమాత్రం సరిపోవని అన్నారు. మూసీ పరీవాహకంలో పండించిన ధాన్యాన్ని బీ–గ్రేడ్ కింద కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. పోచంపల్లి పీహెచ్‌సీని 50 పడకల హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ, భట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు గూడూరు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రంజాన్ తోఫా పంపిణీ

భువనగిరి టౌన్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ అజ్మతుల్లాషా జ్ఞాపకార్థం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ముస్లింలకు కౌన్సిలర్ పచ్చల హేమలతాజగన్మోహన్ మంగళవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సయ్యద్ ముల్తానిషా, ముత్తు, మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణగౌడ్

భువనగిరి రూరల్: గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అతికం లక్ష్మీనారాయణగౌడ్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పిడి సైదులు గౌడ్, అబ్బగాని వెంకటేశ్, నీల ఓంప్రకాష్‌గౌడ్, ఓరుగంటి రమేష్ గౌడ్, మాద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

రాజాపేట: మండల కేంద్రంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి బీజేపీ మండల కమిటీని ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు దాచపల్లి రాజు తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షులుగా శీలం పాపిరెడ్డి, మాయకోటి రాజు, మహేశ్వరం గణేష్, బొంగోని నర్సింహ, ప్రధాన కార్యదర్శులుగా గవ్వల సిద్దేశ్వర్, గాండ్ల నర్సింగరావు, గుజ్జ రామచంద్రం, సహాయ కార్యదర్శులుగా బోనాల కరుణాకర్, రంగ నరేష్, సాదనబోయిన శంకర్, ప్రసాద్, కిష్టయ్య, మల్లేశం, శ్రీశైలంను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు మాట్లాడుతూ.. ఎన్నికల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు గాను మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, సత్యనారాయణ, మంజుల పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్, పైప్‌లైన్ పరిశీలన

భువనగిరి రూరల్: మండలంలోని బస్వాపురం గ్రామంలో మంగళవారం బోరు, ఓవర్‌హెడ్ ట్యాంక్, పైప్‌లైన్‌ను ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. వేసవి దష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాము తదితరులు ఉన్నారు.

చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా బస్వలింగం

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గంజి బస్వలింగం ఆ పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చిక్క కృష్ణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

భువనగిరి రూరల్: భువనగిరి పట్టణంలో ఈ నెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ మండల మహాసభలను ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య రాజు, కుక్కట్ల శివాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతాం

భువనగిరిటౌన్: మాదిగలకు ఎంపీ టికెట్లు కేటాయించని కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ నాయకుడు సోమయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలోనాయకులు బూడిద జాన్, కుసంగల కుమార్, బోడ సునీల్, బొజ్జ సైదులు, కొమర స్వామి, ఇరుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని పాతగుట్ట రోడ్డు, ప్రధాన రహదారి నుంచి యాదగిరిపల్లి వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో బందారపు మల్లేశం, బోడ సురేష్, నల్ల వాసుదేవారెడ్డి, దొమ్మాట ప్రభాకర్, జెల్లా భాను, శ్రీశైలం, సూదగాని శివ తదితరులున్నారు.

రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు డ్రామాలు



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: తన రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మహేశ్వర్‌రెడ్డిని బీజేపీ శాసనసభాపక్ష నేతగా వాళ్ల ఎమ్మెల్యేలే గుర్తించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రుల గురించి మాట్లాడే అర్హత మహేశ్వర్‌రెడ్డికి లేదన్నారు. ఏ పనిలోనైనా 40% కమీషన్లను తీసుకున్న చరిత్ర బీజేపీదేనన్నారు. కర్ణాటకలో కమీషన్ల పర్సంటేజ్ వల్ల బీజేపీ చిత్తుగా ఓడిపోయిందని అన్నారు. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో కంపెనీలను బెదిరించి రూ.6వేల కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్లను బీజేపీ సేకరించిందని ఆరోపించారు. ధరణిపై పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులే అని అన్నారు. ధరణిపై ఆరుగురు సభ్యులతో కమిటీ వేసి, ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తేవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ధరణి పోర్టల్ సమస్యలు తీర్చడానికి 10రోజులు స్పెషల్ డ్రైవ్ పెట్టి సుమారు రెండు లక్షల అప్లికేషన్లను పరిష్కరించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలన చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

భువనగిరిలో బీజేపీదే విజయం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

చౌటుప్పల్: భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన బీజేపీ మున్సిపాలిటీ, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతామన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే మురిగిపోతాయన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 6వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి బూత్‌లో పార్టీ పతాకాలను ఆవిష్కరించాలని, టిఫిన్ బైఠక్‌లు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య, దాసోజు భిక్షమాచారి, కైరంకొండ అశోక్, దిండు భాస్కర్ పాల్గొన్నారు.

పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి



కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరిటౌన్: పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బీరు మల్లయ్య, నాయకులు అంజనేయులు, కిష్టయ్య, నరేందర్‌రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, కంచి మలయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



పాలడుగులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ వెంకటేశ్వర్లు

మోత్కూరు: రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆలేరు ఏడీఏ ఎం. వెంకటేశ్వర్లు అన్నారు. మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో పాలడుగు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కల్యాకరి స్వప్న, ఏఈఓ సైదులు, సంఘం అధ్యక్షురాలు వల్లపు సైదులు, ఉపాధ్యక్షురాలు యాస మాధవి, డైరెక్టర్ ముక్కాముల మత్స్యగిరి, సీఈఓ నర్సింహాచారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

ఆలేరు రూరల్: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ వెంకటేశ్వర రావు అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు టంగుటూరులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి దీప్తి, సహాయ మార్కెట్ కార్యదర్శి దివ్య, ఏఈఓలు రాకేష్, నాగార్జున, శివకుమార్, మార్కెట్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

జాతీయ నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా పోరాడాలి



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్

మోత్కూరు: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరు పట్టణంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ 4వ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్‌లో విద్యార్థులు నష్టపోకుండా ఉండాలంటే జాతీయ నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాలన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మోత్కూరు మండల అధ్యక్షుడిగా వంశీకృష్ణ, కార్యదర్శిగా ఇంజ ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా మడికంటి అనిల్, సంపత్, విష్ణును ఎన్నుకున్నారు.